క్లుప్తంగా

కర సేవకులకు సన్మానం



యైటింక్లయిన్‌కాలనీ: అయోధ్యలోని శ్రీరామ మందిర పునర్నిర్మాణానికి ఉద్యమించిన కర సేవకులను సోమవారం ఘనంగా సన్మానించారు. కాలనీకి చెందిన బాలయ్య, దావు రాజిరెడ్డి, మూకిరి రాజు, రమేశ్, లీలక్క, దేవమ్మ, సువర్ణను గోదావరిఖనిలోని రాజస్తాన్ భవన్‌లో మార్వాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు.

నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం



అభినందన పత్రం అందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన చింతపట్ల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి సంస్మరణ సభ నిర్వహించి కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు.

సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న సయ్యద్ సలీం

మంథని: ప్రభుత్వ కళాశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. సోమవారం ఆరెంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశయ్యారు. మండల నోడల్ అధికారి హరిప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ వేలం పాట

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో కొత్తగా చేపట్టబోయే క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణానికి ఆటంకంగా ఉన్న ఆసుపత్రి ఆవరణలోని పాత యూనియన్ కార్యాలయ భవనం, ఉపరితల రిజర్వాయర్ కూల్చివేత పనులకు మంగళవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు మంగళవారం ఆసుపత్రి ఆవరణలో నిర్వహించే బహిరంగ వేలంలో నేరుగా పాల్గొనొచ్చని, పూర్తి వివరాలకు ఆసుపత్రి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

స్టడీ అవర్ తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

ధర్మారం: పత్తిపాక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్టడీ అవర్ క్లాస్‌ను ఎంపీడీవో జయశీల తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం పాఠశాలలో నిర్వహించిన స్టడీ అవర్‌ను సందర్శించి విద్యార్థులను పలు సమస్యలడిగి తెలుసుకున్నారు.
ముత్తారం: ముత్తారం జెడ్పీ పాఠశాలను సోమవారం తహసీల్దార్ బండి రాజేశ్వరి సందర్శించారు.
కాల్వశ్రీరాంపూర్: వెన్నంపల్లి జెడ్పీ హైస్కూల్‌ను సోమవారం ఎంపీడీవో రామ్మోహనాచారి సందర్శించారు.
ముత్తారం: ధర్యపూర్ మోడల్ స్కూల్ 6వతరగతి 100, మిగిలిన సీట్ల భర్తీ కోసం 7, 8, 9, 10 తరగతుల అడ్మిషన్లకు ఫిబ్రవరి 22లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు.

నేడు కాయకల్ప బృందం రాక

సుల్తానాబాద్: పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీహెచ్‌సీలను ఆధునీకీకరించింది. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల గది, ప్రాథమిక చికిత్స మొదలుకొని శస్త్ర చికిత్సల వరకు, రోడ్డు ప్రమాదాలు, గాయాలైన వారికి, పోస్టుమార్టంతో పాటు సుల్తానాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓదెల, కాల్వశ్రీరాంపూర్, ఎలిగేడు, జూలపల్లి, కొలనూరు, కునారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి గర్భిణులకు తీసుకొని వచ్చి అన్ని రకాల వైద్య సేవలను పొందుతున్నారు. కాయకల్ప బృందం ఈనెల 23న సుల్తానాబాద్‌కు, 24న పెద్దపల్లి జిల్లా కేంద్ర ఆసుపత్రి సందర్శించనుంది. చుట్టుపక్కల శుభ్రత, రోగులకు అందిస్తున్న సేవలు, రోగులతో వ్యవహరిస్తున్న తీరు, శానిటేషన్ బయో మెడిసిన్ నిర్వహణ, స్టెరిలైజేషన్, రికార్డుల నిర్వహణ, హైజనిక్ కిడ్స్‌తో పాటు 350 పాయింట్స్‌ను కాయకల్ప సర్వే బృందం పరిశీలించనుంది.

శుభ స్వాగతం.. ప్రియ పరిపాలకా..

పెద్దపల్లిరూరల్/ఫర్టిలైజర్‌సిటీ/యైటింక్లయిన్‌కాలనీ/కోల్‌సిటీ/గోదావరిఖని టౌన్/సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్/జ్యోతినగర్/రామగిరి/ముత్తారం/ఓదెల/ఎలిగేడు/పాలకుర్తి/కమాన్‌పూర్/జూలపల్లి/కాల్వశ్రీరాంపూర్: అయోధ్య రామ మందిరంలో సోమవారం ప్రాణప్రతిష్ఠ సందర్భంగా జిల్లాలో శ్రీరామ కల్యాణం, అన్నదానం, శ్రీరామ నామాలు, హనుమాన్ చాలీసా, భజన కార్యక్రమాలు, శోభాయాత్ర నిర్వహించారు. జైశ్రీరాం నినాదాలతో ఆలయాలు మారుమోగాయి. మహిళలు అయోధ్య గుడి ఆకారంతో జైశ్రీరామ్ అని వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. అయోధ్య రాముడికి భక్తులు దివ్వెలను వెలిగించి దివ్య పూజలను చేశారు. భక్తులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠను తిలకించారు. నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతినగర్: దివ్వెలతో అయోధ్య రాముడికి పూజలు



కాల్వశ్రీరాంపూర్‌లో ఆర్యవైశ్య సంఘం శోభాయాత్ర



రామగిరి: రాజాపూర్ హనుమాన్ ఆలయంలో నూతన వస్త్రాలు సమర్పిస్తున్న గ్రామస్తులు



సుల్తానాబాద్‌రూరల్: హనుమాన్ ఆలయంలో పూజలు



సుల్తానాబాద్‌లో అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



ఓదెల రామాలయంలో అన్నదానం



యైటింక్లయిన్‌కాలనీ: ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు



కమాన్‌పూర్‌లో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ వీక్షిస్తున్న భక్తులు



పాలకుర్తి: బసంత్‌నగర్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



ముత్తారంలో అయోధ్య గుడి, జైశ్రీరాం ముగ్గు వేసిన మహిళ



గోదావరిఖనిటౌన్: బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు



ఫర్టిలైజర్‌సిటీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆర్ఎఫ్‌సీఎల్ జీఎం సుధీర్‌కుమార్ ఝా



పెద్దపల్లిరూరల్: మదర్‌థెరిస్సా కళాశాల విద్యార్థుల ర్యాలీ



జూలపల్లి: కోనరావుపేట కోదండ రామాలయంలో ప్రాణప్రతిష్ఠ వీక్షిస్తున్న భక్తులు

సదరం శిబిరానికి స్పందన

సుల్తానాబాద్: జిల్లాలోని పలు మండలాల్లో సోమవారం నిర్వహించిన సదరం శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో సుల్తానాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల దివ్యాంగులు శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనుదీప్, ఎంపీడీవో శశికళ, ఎంపీవో ఫయాజ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.
కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 180 మందికి వైద్య పరీక్షలు చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్, డాక్టర్ భావన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
జూలపల్లి: ప్రభుత్వ ఆస్పత్రిలో సదరం క్యాంపు నిర్వహించినట్లు ఎంపీడీవో వేణుగోపాలరావు తెలిపారు. సీహెచ్‌వో కలీమొద్దీన్, ఏఎన్ఎంలు అనంతరావ్, అరుణ, సరిత, స్వప్న, లక్ష్మి, రుక్మిణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.
రామగిరి: కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు



సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ అనుదీప్

పెద్దపీట వేస్తోందని ఎంపీపీ ఆరెల్లి దేవక్క అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సదరం శిబిరాన్ని పరిశీలించారు. ఎంపీడీవో ఇనుముల రమేశ్, మండల వైద్యాధికారి డా.ప్రదీప్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.
ముత్తారం: ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 350 మంది వికలాంగ పింఛన్ కావాలని దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ వైద్యుడు అమరేందర్‌రావు, ముత్తారం సర్పంచ్ తూటి రజితరఫీ, దొడ్డ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.
ఎలిగేడు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వికలాంగులకు మెడికల్ ఆఫీసర్ స్క్రీనింగ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి, హెచ్ఎస్ లక్ష్మీనారాయణ, ఫీమేల్ హెచ్ఎస్ నాగరాణి, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్నారు. ఎంపీడీవో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.
రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 155 మంది వికలాంగులకు మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కిరణ్ స్క్రీనింగ్ చేసి అర్హులైన వికలాంగులను గుర్తించారు. ఎంపీడీవో బూక్య యాదగిరి, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రామాలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

ధర్మారం: మండల కేంద్రంలోని సీతారామాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్, జెడ్పీటీసీ పుస్కూరి పద్మజ, సర్పంచ్ జితేందర్‌రావు ఆధ్వర్యంలో పూజారులు లక్ష్మణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శ్రీరాముడి శోభాయాత్ర నిర్వహించారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

ధర్మారం(ధర్మపురి): స్థానిక మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థిని భూక్య ప్రవళిక జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆమెను ఘనంగా సన్మానించారు. ఈనెల 29 నుంచి మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ తరఫున ప్రవళిక పాల్గొంటుంది. ఈసందర్భంగా కొలుముల దామోదర్ ట్రస్టు అందించిన రూ.5,000 నగదును లక్ష్మణ్‌కుమార్ ప్రవళికకు



లక్ష్మణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్

అందించారు. మాజీ ఎంపీపీ కోడారి హన్మయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహం, ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
సుల్తానాబాద్: పెద్దపల్లి లోకసభ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చేలా చూడాలని అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను యూత్ కాంగ్రెస్ జాతీయ మాజీ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ కోరారు.

ఎర్రమట్టి తరలిస్తున్న వాహనాల సీజ్

జూలపల్లి: రాత్రికి రాత్రే గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా విలువైన ఎర్రమట్టిని తరలిస్తున్న వాహనాలను పోలీస్, రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని పోలీస్ ఠాణా వద్దకు తరలించారు. తేలుకుంట శివారు లాగలబోరు గుట్టకున్న మట్టిని 3టిప్పర్లలో తరలిస్తుండగా.. ఆర్ఐ సదయ్య పోలీసుల సహకారంతో పట్టుకున్నారు.

బొగ్గుబాయి

అధికారులకు కౌన్సెలింగ్

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు జీఎం కార్యాలయంలో ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. జీఎం ఎస్.సుధాకర్‌రావు ఆదేశాల మేరకు కౌన్సెలింగ్ నిర్వహించామని, ఫ్రెష్ అలాట్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కోసం ఐదుగురు అధికారులు హాజరు కాగా.. ముగ్గురు క్వార్టర్స్‌ను ఎంపిక చేసుకున్నారని తెలిపారు. త్వరలోనే అలాట్‌మెంట్ లెటర్స్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, డీవైపీఎం జి.శ్రీహరి, మహేందర్, సుధాకర్, అధికారులు పాల్గొన్నారు.

అధికారుల అత్యుత్సాహమే ప్రమాదానికి కారణం

గోదావరిఖని: అధికారుల అత్యుత్సాహమే గని ప్రమాదానికి కారణమని సింగరేణి మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్ కేంద్ర కన్వీనర్ మాదాసి రామమూర్తి, కో–కన్వీనర్ సాంబయ్య ఆరోపించారు. రామగుండం డివిజన్ వన్ పరిధిలోని జీడీకే–2ఏ గనిలో రక్షణ చర్యలను ఉల్లంఘించడం వల్లే మైనింగ్ సర్దార్ ప్రమాదానికి గురయ్యారన్నారు. గనుల్లో తగినంతమంది మైనింగ్ సిబ్బంది లేకపోవడం వల్లే ఉన్నవారిపై పనిభారం పెరుగుతోందన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

గోదావరిఖని: రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ–3 క్వారీలో సోమవారం తెల్లవారు జామున పెద్ద ప్రమాదం త్రుటిలో తప్పింది. ప్రాజెక్టు క్వారీలో ఓబీ లోడింగ్ కోసం వేచిఉన్న డంపర్‌పై సైడ్‌ఓబీ పైనుంచి పెద్ద బండరాయి దొర్లుకుంటూ వచ్చి పడింది. ఈసంఘటనలో డంపర్ కుడిభాగం క్యాబిన్ దెబ్బతింది. అదే సమయంలో జీపు, కార్మికులు ఉండి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని అంటున్నారు. ఉత్పత్తికోసం ఉరుకులు పరుగులు పెట్టిస్తున్న అధికారులు, రక్షణ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

మెరుగైన వైద్యం అందించాలి

గోదావరిఖని: జీడీకే–2ఏ గని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డిని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాగూర్ పరామర్శించారు.

ఇద్దరికి గాయాలు

గోదావరిఖని: రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ–3లో సోమవారం ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. సీహెచ్‌పీలో మోటార్ ఫ్యాన్‌కు మరమ్మతులు చేస్తున్న క్రమంలో ఫిట్టర్ మల్లయ్య, హెల్పర్ శ్రీకర్ గాయపడ్డారు. వీరిని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

ఉచిత వైద్యశిబిరం

గోదావరిఖని: జీడీకే–11 గనిపై ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. శిబిరాన్ని ఏసీఎంవో డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్ ప్రారంభించారు. గని ఏజెంట్ శ్రీనివాస్, ఆరోగ్య అధికారి సుమన్, ఇన్‌చార్జి మేనేజర్ మల్లేష్ పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి

ఓదెల(పెద్దపల్లి): ఓదెల శ్రీమల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హామీ ఇచ్చారు. శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే దంపతులు సోమవారం ప్రత్యేకపూజలు చేశారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఆలయం నుంచి రైల్వేస్టేషన్ వరకు ఫోర్ లేన్ రోడ్డు నిర్మిస్తామని, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. పెద్దపల్లి, ఓదెల వరకు అసంపూర్తిగా ఉన్న రహదారులు పూర్తిచేస్తామని అభయం ఇచ్చారు. అనంతరం రేణుకాదేవి దేవస్థానంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. ఈ సందర్భంగా అయిలు స్వామి అనే భక్తుడు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నాడు.



విజయరమణారావు దంపతులకు జ్ఞాపిక అందిస్తున్న అధికారులు

స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు గజమాల, శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, పొత్కపల్లి సింగిల్‌విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, నాయకులు చీకట్ల మొండయ్య, చింతిరెడ్డి విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లెలను అభివృద్ధి చేస్తా

పెద్దపల్లిరూరల్: పల్లెలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. చీకురాయి గ్రామంలో సోమవారం వివిధ పద్దుల కింద కేటాయించిన రూ.58లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ త్రివేణి, జెడ్పీటీసీ రామ్మూర్తి, మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు మండల సత్యనారాయణరెడ్డి, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి వెన్నెముక యువజన కాంగ్రెస్

రామగిరి: కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక యువజన కాంగ్రెస్ అని, యూత్ కాంగ్రెస్‌ను రాబోయే రోజుల్లో మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. సోమవారం కల్వచర్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. కల్వచర్ల శివాలయం, పన్నూర్ ఆంజనేయ స్వామి, రత్నాపూర్ రామలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. సర్పంచ్ గంట పద్మ, ఎంపీపీ ఆరెల్లి దేవక్క, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం

రామగిరి: విదేశీ పర్యటన ముగించుకొని సోమవారం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

సీఐటీయూలో చేరిన రైల్వే కాంట్రాక్టు కార్మికులు

రామగుండం: రామగుండం రైల్వే స్టేషన్‌లో పని చేసే కాంట్రాక్టు కార్మికులు 70 మంది సోమవారం జిల్లా కార్యదర్శి ముత్యంరావు ఆధ్వర్యంలో సీఐటీయూలో చేరారు. ఆయన మాట్లాడుతూ.. రైల్వేలో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. కోశాధికారి ఎం.రామాచారి, తుంగపిండి మల్లేష్, మహేశ్, అశోక్, సరళ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మత విద్వేషాలు సృష్టిస్తే చర్యలు

కాల్వశ్రీరాంపూర్: మత విద్వేషాలు సృష్టిస్తే చర్యలు తప్పవని పెద్దపల్లి ఏసీపీ మహేశ్ అన్నారు. కిష్టంపేటలో సోమవారం అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను గ్రామస్తులతో కలిసి ఎల్ఈడీ స్క్రీన్‌లో వీక్షించారు.

సులభ్ కాంప్లెక్స్ కబ్జాపై చర్యలు తీసుకోండి

కోల్‌సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలో 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్స్‌ను కొందరు వ్యక్తులు కబ్జా చేశారని, చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ రమాదేవి, శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, తహసీల్దార్ కుమారస్వామికి ఫిర్యాదు చేశారు.

జీజీహెచ్‌లో ఎస్‌టీపీ ప్లాంట్

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో కొత్తగా మురుగు శుద్ధి కేంద్రం(సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్–ఎస్టీపీ) నిర్మాణం చేపడుతున్నారు. మంగళవారం ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ మోడల్(ఆదర్శ) విద్యాలయానికి చెందిన పదోతరగతి విద్యార్థులు జిల్లాస్థాయి మ్యాథమెటిక్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచారు. ముస్త్యాల శ్రీరాం(ప్రథమ), సాహితి(ద్వితీయ) స్థానంలో నిలవడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సారాతస్నీమ్ తెలిపారు.

నితీష్‌కు అభినందన

గోదావరిఖనిటౌన్: నాసిక్‌లో 27వ జాతీయ యువజనోత్సవాల్లో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా వివిధ ప్రదర్శనలు, సెమినార్లలో ప్రతిభ కనబర్చి నేషనల్ సర్టిఫికెట్ సాధించిన స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ నితీష్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రమాకాంత్, అధ్యాపకులు సురేష్‌కుమార్, రమేశ్‌రెడ్డి, అజయ్‌కుమార్, రవి, సావిత్రి, సల్మా, సుల్తాన, అజీజ్, యాదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసాద్ అభినందించారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

ధర్మారం: రామయ్యపల్లి, కమ్మరిఖాన్‌పేట తండా గ్రామాల్లో మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు.

స్పెల్ విజార్డ్ పోటీలు

రామగుండం: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8, 9వతరగతి విద్యార్థులకు ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈఎల్‌టీఏ), ఎస్‌సీఈఆర్‌టీ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా కాంపిటేషన్–2024 పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి గడ్డం జగదీశ్వర్ తెలిపారు.

పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దండి

రామగిరి: రామగిరి ఖిల్లాను పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు బేగంపేట గ్రామానికి చెందిన యువకులు వినతి ప్రతం అందజేశారు.

ఇళ్లు నిర్మించుకున్నవారికి పట్టాలివ్వాలి

జ్యోతినగర్: ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ప్రభుత్వం పట్టాలివ్వాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు బి.భిక్షమయ్య డిమాండ్ చేశారు.